# వందేండ్ల భవిష్యత్‌కు బాటలు

- మరోసారి ఆశీర్వదిస్తే రెండింతల ప్రగతి
- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- వనపర్తిలో జోరుగా ఎన్నికల ప్రచారం
- మంత్రి సమక్షంలో భారీగా చేరికలు
- గులాబీ గూటికి వైఎస్సార్‌టీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బూజుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 13 : నియోజకవర్గం, జిల్లా కోసం తాను ఏం చెప్పానో..అంతకన్నా ఎక్కువగా చేశామని, నియోజవర్గంలో వందేండ్ల భవిష్యత్‌కు బాటలు వేశామని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమ, మంగళవారం జిల్లా కేంద్రంలో కేడీఆర్, రాంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, పుట్టపాకల మహేశ్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవితాల్లో అంధకారం నింపిన కాంగ్రెస్ కావాలా.. పదేండ్లలో తెలంగాణ ప్రజల్లో ఉజ్వల భవిష్యత్‌కు మార్గాలు వేసిన కేసీఆర్ ప్రభుత్వం కావాల్లో తెల్చుకోవాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ వచ్చాకనే వనపర్తిని జిల్లాను చేసుకున్నాం, అనేక విద్యాసంస్థలను తెచ్చుకున్నాం. ఏదుల, పాలమూరు ప్రాజెక్టులను కట్టుకొని లక్షకు పైగా ఎకరాలకు సాగునీరు పారించుకు న్నామన్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ, చెరువుల పునర్నిర్మాణం, నియోజకవర్గం లోని ప్రతి పల్లెకు రహదారులను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఆయా గ్రామ పంచాయతీ పరిపాలనకు అనుగుణంగా భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసుకున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా నూతన సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఇంత అభివృద్ధి చేయడానికి కేవలం మీరు ఇచ్చిన ఒక్క అవకాశంతోనే రాష్ట్ర స్థాయిలో వనపర్తి కీర్తిని ప్రభలించేలా చేశానని , మరో సారి అవకాశం కల్పిస్తే ఇంతకు రెండింతల అభివృద్ధికి దోహదపడుతానన్నారు. అంతకుముందు వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రికి ప్రజల విజయతిలకాలు, హారతులతో స్వాగతం పలికారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టీపీ నాయకులు



జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తూ ఓటును అభ్యర్థిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

### గులాబీ జెండాలె రామక్క పాటకు చిన్నారుల నృత్యం

32వవార్డులోని కేడీఆర్‌నగర్‌లో నిర్వహించిన ప్రచారంలో గులాబీ జెండాలె రామక్క పాటకు చిన్నారులు చేసిన నృత్యాన్ని తిలకించిన మంత్రి వారి అభినందించారు. గులాబీ జెండాలె రామక్క కారుగుర్తు గుర్తించుకొవే అనే పాట పిల్లల నుంచి పెద్దల వరకు గుర్తుండి పోయేలా అయిందన్నారు. ఈ పాటకు చిన్నారుల నృత్యంతో ప్రజలకు కారుగుర్తు మరింత చేరువైందన్నారు.

### కారులోకి కాంగ్రెస్ నాయకుల వలసలు..

వనపర్తిలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై, ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పిగొట్టాలన్న సంకల్పంతో.. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు మంత్రి నిరంజన్‌రెడ్డికి అండగా నిలిచేందుకు పార్టీలో చేరుతున్నారు. సోమ,మంగళవారం మంత్రి నివాసంలో పలు పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీజేపీకి నాయకులు, కార్యక ర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. 32వవార్డుకు చెందిన బీజేపీ మైనార్టీ నాయకుడు ఖాజా, సురేశ్‌నాయుడు, రాముల ఆధ్వర్యంలో 30మంది బీజేపీ నాయకులు, అలాగే ఆయిల్ పాం అడ్వైయిజర్ లక్ష్మారెడ్డి, రాష్ట్ర సహకార శాఖ డైరెక్టర్ పురుషోత్తం, మండల ఉపాధ్యక్షుడు సు రేందర్ ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు, రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మ న్ రఘు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 15 మంది బీఎస్పీ నాయకులు, గోపాల్‌పేట మండలానికి చెందిన జెడ్పీటీసీ భార్గవి, మండల అధ్యక్షుడు కోదండం, గ్రామ అధ్యక్షులు గుండ్రాతి రాజేశ్‌గౌడ్, గోపాల్ , మాజీ మండల అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో ఆటోయూనియన్ సభ్యులు కాంగ్రెస్ , వివిధ పార్టీల నుంచి 52మంది, జిల్లా కేంద్రంలోని 4వవార్డు కురుమూర్తి , బాలరాజు, సునీల్ వాల్మీకి ఆధ్వర్యంలో 110మంది యువకులు, 25వవార్డు అఖిలేందర్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ నాయకులు, జిల్లా కేంద్రానికి 60 మంది ప్రజలు స్వచ్ఛందంగా మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండులవాలు కప్పి ఆహ్వానించారు.

### బీఆర్ఎస్ చేరిన రాష్ట్ర వైఎస్ఆర్‌టీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు

వనపర్తి, నవంబర్ 13 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో అభివృద్ధి ,సంక్షేమానికి నాంది పలికింది బీఆర్ఎస్‌నే నని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో సోమవారం వైఎస్ఆర్‌టీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బూజుల వెంకటేశ్వర్‌రెడ్డితోపాటు జిల్లా అధ్యక్షుడు జశ్వంత్‌రెడ్డి, రాజశేఖర్, ఆంజనేయులు, తిరుపతయ్య, కాంతయ్య, మాణిక్‌రెడ్డితో పాటు మరో 50మంది నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు హైదరాబాద్‌లో జాయిన్ అవుతుంటే ఒక్క బూజుల వెంకటేశ్వర్‌రెడ్డి మాత్రం తన సమక్షంలోనే బీఆర్ఎస్‌లో చేరుతానని చెప్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీరందరి రాక ఎన్నికల్లోనే కాక వనపర్తి అభివృద్ధిలో కూడా ఉపయోగపడుతుందన్నారు. సాగునీరు లేక వెనుకబడిపోయిన తెలంగాణను సాధారణ పరిస్థితిలో బాగు చేయాలంటే 50ఏండ్లు పడుతుందని, అటువంటిది కేవలం కేసీఆర్ సారథ్యంలో 10ఏండ్లలో ప్రగతి సాధించి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచామన్నారు. అనంతరం బూజుల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వనపర్తి దశ దిశా మార్చడం నిరంజన్‌రెడ్డితోనే సాధ్యమైందన్నారు. ఎంతో మంది నాయకులను చూశాను ఒక కమిట్‌మెంట్‌పై పనిచేస్తున్న నాయకుడు నిరంజన్‌రెడ్డేనన్నారు. అంతకు ముందు ఖిల్లా ఘణపురం మండలం సోలీపురం గ్రామానికి చెందిన మార్కెట్ వైస్ చైర్మన్ బాలీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో 30మంది కాంగ్రెస్ నాయకులు, అలాగే పట్టణంలోని 26వవార్డు కౌన్సిలర్ జంపన్న ఆధ్వర్యంలో టీచర్స్‌కాలనీ, ఎన్టీఆర్ కాలనీకి చెందిన 100మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పుట్టపాకుల మహేశ్, కంచెరవి, బండారు కృష్ణ, పాకనాటి కృష్ణ, వనపర్తి పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రావు, ఆర్టీఏ డైరెక్టర్ ఆవుల రమేశ్, జిల్లా నాయకులు రాములు యాదవ్, నందిమల్ల శ్యామ్, అశోక్, డానియల్, శేఖర్, స్టార్ రహీం, ఎల్ఐసీ కృష్ణ, గోపాల్ యాదవ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, జోహెబ్, మురళీసాగర్, మునికుమార్, మల్లికార్జున స్వామి, బీరయ్య, నక్కమహేశ్, రాజేశ్, దాసరి, మన్నెం, వంశీ, మహిళలు పాల్గొన్నారు.

## 23 ఏండ్ల కిందట కలను నిజం చేశాం

- మంత్రి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, నవంబర్ 13: రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించేందుకు ఉద్యమనేత కేసీఆర్ 23 ఏండ్ల కిందట పిడికెడు మట్టితో బయలుదేరాడని, ఆయన తెలంగాణ ఎలా ఉండాలో అని కన్న కలలను నేడు స్వరాష్ట్రంలో నిజం చేశారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. కేవలం పదేండ్లలోనే ఎంతో ప్రగతిని చేసి చూపించామన్నారు. అభివృద్ధిని నిలబెట్టుకునే బాధ్యత మీపైనే ఉందన్నా రు. పెద్దమందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామ శివారులో సోమవారం పెద్దమందడి, ఖిల్లాఘణపురం గిరిజనులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గిరిజనుల రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర ప్రభుత్వ వైఖరితో ఆలస్యమవుతుందన్నారు. ప్రజలకు ఏం చేయాలన్నదే తన తపన అని, అది తప్పా వేరే ధ్యాస లేదన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి నిరంతరం ప్రజలకు పనిచేస్తానని ఏ రాత్రిఫోన్ చేసినా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

### మోజర్ల మాజీ సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని మోజర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగరాజుతో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 40 మంది మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. చీకర్‌చెట్టుతండా, గట్లఖానాపూర్ గౌరిమిల్లతండాకు చెందిన గిరిజన యువకులు కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఖిల్లాఘణపురం ఎంపీపీ కృష్ణనాయక్, జెడ్పీటీసీ సామ్యనాయక్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు దయాకర్, మన్యపురెడ్డి, మండల ఎస్టీ సెల్ నాయకుడు గోపాల్‌నాయక్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.



అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించి వివరాలను తెలుపుతున్న రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు

## సజావుగా స్క్రూట్నీ

- ఐదు నామినేషన్ల తిరస్కరణ
- వనపర్తి సెగ్మెంట్‌లో 14 ఆమోదం
- రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు

వనపర్తి,నవంబర్ 13 : నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థిగా 19 నామినేషన్లు దాఖలు కాగా 14 ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎన్నికల నామినేషన్ స్క్రూట్నీని అభ్యర్థుల సమక్షంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సోమవారం స్క్రూట్నీ నిర్వహించినట్లు జరిగిందన్నారు. వీటిని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సోమేశ్ మిశ్రా, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సమక్షంలో 19మంది అభ్యర్థులకు సంబంధించి 39నామినేషన్ సెట్లను పరిశీలించినట్లు తెలిపారు. నిబంధనల అనుగుణంగా ఉన్న 14నామినేషన్లకు ఆమోదం తెలిపామని, ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో తిరస్కరించినట్లు తెలిపారు. ఆమోదం తెలిపిన వారిలో బీజేపీ నుంచి అనుజ్ఞారెడ్డి బూజుల, బీఆర్ఎస్ నుంచి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి తూడి మేఘారెడ్డి, బహుజన సమాజ్‌పార్టీ నుంచి మండ్ల మైబూస్, ప్రజా ఏక్తా పార్టీ నుంచి కమ్మరి సూర్య ప్రకాశ్, ఆలయన్ డెమాక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ నుంచి కుందేళ్ల అర్జున్, ధర్మసమాజ్ పార్టీ నుంచి బంకల ఎల్లయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా గంగవరం రామకృష్ణారెడ్డి, గొంది వెంకటరమణ, దయానంద్, నీలం రుక్మంగాధర్, మునిపల్లి రజినీకాంత్, రామకృష్ణ, రాములు ఉన్నారు. తిరస్కరించిన వారిలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఉమేశ్‌గౌడ్, స్వతంత్ర అభ్యర్థి దుప్పల్లి నారాయణ, బహుజన సమాజ్ పార్టీ నుంచి నాగమోని చెన్నరాములు, గణ సురక్ష పార్టీ నుంచి దండె విజేయుడు ఉన్నారు.

### ప్రతిఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి




గోడ పత్రిక,కరదీపికలను విడుదల చేస్తున్న కలెక్టర్

పోలింగ్ రోజున ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పనిసరి ఓటు వేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. స్వీప్ యాక్టివిటీ-2023లో భాగంగా సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశం మనదని, ప్రజాస్వామ్యం నిలబడాలంటే ప్రతి ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని, ఎలాంటి ప్రలోభాలకు ఆశపడ కుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తనకకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ఓటరు ఈవీఎం ద్వారా ఏ విధంగా ఓటు వేయాలి, ఏమైనా సమస్యలు ఉంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి ఎలా ఫిర్యాదు చేయాలి అనే కర దీపికను సైతం కలెక్టర్ ఆవిష్కరించారు. గోడ పత్రిక, కరదీపికను నియోజకవర్గంలో అందరికీ అవగాహన కల్పించేందుకు పంచుతారని తెలిపారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రామరామేమహేశ్వర్‌రెడ్డి, ఎంసీఎంసీ నోడల్ అధికారి సీతారామ్, డీటీవో వెంకటేశ్వర్లు , సివిల్ సప్లై అధికారి కొండల్‌రావు, సీ సెక్షన్ పర్యవేక్షకులు రమేశ్‌రెడ్డి, ఈడీఎం విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు సోలీపూర్ పీఈటీ ఎంపిక



మన్నెం యాదవ్

వనపర్తి టౌన్, నవంబర్ 13 : ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ పోటీలకు ఖిల్లాఘణపురం మండల సోలీపూర్ గ్రామ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మన్నెం ఎంపికయ్యారని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సురేందర్‌రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేష్ కార్యదర్శి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆగస్టు నెలలో హైదరాబాద్‌లోని జింఖాన మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభ కన బర్చుడంతో ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికపై వారితో పాటు హాకీ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి కుమార్, శ్రీనివాస్‌గౌడ్, ఇతర పీఈటీలు మన్నెంను అభినందించారు.